

# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 195 | పేజీలు 11 | వెల 4/- | సోమవారం 14 జూలై 2025




### ఈ నెల 26 నుంచి 30 నుంచి..

# సింగపూర్‌కు సీఎం బృందం




- పెట్టుబడుల కోసం కీలక మిషన్
- నగర సుందరీకరణ, సాంకేతిక మార్పులపై చర్చలు
- అమరావతి ఒప్పందాల పునర్విమర్శ ఆసక్తికర అంశం
- ఢిల్లీలో కేంద్ర మంత్రులతో కీలక సమావేశాలు
- ఏపీ అభివృద్ధికి అంతర్జాతీయ భాగస్వామ్యం

సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అధికార బృందం ఈ నెల 26 నుంచి 30 వరకు సింగపూర్ పర్యటనకు సిద్ధంగా ఉంది. ఈ పర్యటనలో పెట్టుబడుల ఆకర్షణ, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, నగర అభివృద్ధి విధానాల పరస్పర మార్పిడి ముఖ్య ఉద్దేశ్యాలుగా ఉండగా, సింగపూర్ ప్రభుత్వంతో ఉన్నవారితో కీలకమైన సమావేశాలు జరగనున్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధికి ఒక చైత్యం లాగా మారే అవకాశాల సూత్రధారిగా నిలవనుంది.

## రాయచోటి రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

***క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం***

**అమరావతి జూలై 14(ఎల్లో సింగం):** అన్నమయ్య జిల్లాలో రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పుల్లంపేట మండలం రెడ్డిచెరువు కట్టపై మామిడి లోడుతో వెళ్తున్న లారీ బోల్తాపడి 9 మంది మృత్యువాత పడటంపై విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో 9 మంది చనిపోయారని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని అధికారులు సీఎంకు తెలిపారు. రాజంపేట నుంచి రైల్వే కోడూరుకు వీరు ప్రయాణిస్తున్న సమయంలో రాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకుందని అధికారులు సీఎంకు వివరించారు. మృతులంతా రైల్వేకోడూరు సెట్టిగుంట ఎస్టీ కాలనీకి చెందిన కూలీలని తెలియడంతో సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ పనులకు వెళ్లి ఇంటికి వచ్చే సమయంలో మృత్యువాత పడటం బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారికి నాణ్యమైన వైద్య చికిత్స అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.



## ఏపీకి ఓడీ-ఓపీ అవార్డుల పంట

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- రాష్ట్రానికి 10 ఓడీ-ఓపీ అవార్డుల రాక..
- 7 చేనేత, హస్తకళల ఉత్పత్తులకు..
- మరో రెండు వ్యవసాయ రంగానికి...
- రాష్ట్రాల విభాగంగా మరో అవార్డుకు ఏపీ ఎంపిక
- 14న(రేపు) న్యూఢిల్లీలో అవార్డుల ప్రదానం
- మరిన్ని ఉత్పత్తులకు ఓడీ-ఓపీ గుర్తింపునకు కృషి
- వచ్చే నెల 7న నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం అమలు
- అదే రోజు త్రిఫ్ట్ ఫండ్ నిధులు కూడా విడుదల
- రాష్ట్రంలో మరిన్ని ఆప్కో షో రూమ్‌ల ఏర్పాటు : మంత్రి సవిత



## నెల్లూరు చిల్డ్రన్స్ పార్క్ సిల్వర్ జూబ్లీ సందడి




- వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు
- ముఖ్య అతిథిగా మంత్రి పొంగూరు నారాయణ
- 25 సంవత్సరాల సేవకు గుర్తుగా 25 మొక్కలు నాటకం
- పార్క్ రూపురేఖలు మార్చి బెస్ట్ మోడల్‌గా తీర్చిదిద్దే వాగ్దానం
- స్వచ్ఛ భారత్‌లో రాష్ట్రానికి 5 జాతీయ అవార్డులు
- నెల్లూరును శుభ్రతలో రోల్ మోడల్‌గా మారుస్తా: మంత్రి నారాయణ
- పార్క్ అభివృద్ధికి 40 లక్షల విరాళం




# నెల్లూరు చిల్డ్రన్స్ పార్క్ సిల్వర్ జూబ్లీ సందడి

- వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు
- ముఖ్య అతిథిగా మంత్రి పొంగూరు నారాయణ
- 25 సంవత్సరాల సేవకు గుర్తుగా 25 మొక్కలు నాటకం
- పార్క్ రూపురేఖలు మార్చి బెస్ట్ మోడల్‌గా తీర్చిదిద్దే వాగ్దానం
- స్వచ్ఛ భారత్‌లో రాష్ట్రానికి 5 జాతీయ అవార్డులు
- నెల్లూరును శుభ్రతలో రోల్ మోడల్‌గా మారుస్తా: మంత్రి నారాయణ
- సూపర్ స్వచ్ లీగ్ అవార్డుల్లో ఏపీ షైన్
- పార్క్ అభివృద్ధికి 40 లక్షల విరాళం
- ప్రైవేటు భాగస్వామ్యం స్ఫూర్తిదాయకం



**నెల్లూరు, జూలై 13(ఎల్లో సింగం):**
చిల్డ్రన్ పార్క్ నిర్మించి 25 సం పూర్తి చేసుకున్న సందర్భంగా.. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిల్వర్ జూబ్లీ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. చిల్డ్రన్స్ పార్క్ విచ్చేసినటువంటి మంత్రికి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.. ముందుగా 25 మొక్కలను మంత్రి నారాయణ నాటారు.. అనంతరం జ్యోతి ప్రజ్వల చేసి జే ఎస్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు..ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు.. చిల్డ్రన్స్ పార్క్ కి రావడం చాలా సంతోషంగా ఉందని అప్పట్లో మొదటగా నెల్లూరులో గాంధీ పార్క్ ఒక్కటే ఉండేదన్నారు.. డంపింగ్ యార్డ్ ని 2000 సంవత్సరంలో చిల్డ్రన్స్ పార్కుగా టిడిపి ప్రభుత్వం మార్చిందన్నారు.. జన్మభూమిలో 70 -30 కింద జేఎస్ రెడ్డి పార్కును ఏర్పాటు చేసారని...ఇప్పుడు చిల్డ్రన్స్ పార్క్ ల్యాండ్ మార్కు స్థాయికి ఎదిగిందన్నారు..ఈ పార్కులో 70 మంది పిల్లలు ఒకేసారి ఆడుకొనేలా 28 లక్షలతో ప్లే ఎక్విప్ మెంట్ ఏర్పాటు చేస్తామన్నారు..వర్చూసా డెవలపర్స్ యజమాని వాయుగుండం వెంకటేశ్వర్లు పార్కు అభివృద్ధికి ముందుకొచ్చారని..ఆధునీకరణకు 40 లక్షలు ఇచ్చేందుకు అంగీకారం తెలిపరన్నారు..పార్కు రూపురేఖలు మార్చేందుకు లియో కన్సల్టెంట్ ని పిలిపిస్తానాని హామీ ఇచ్చారు..పార్కు కమిటీతో సమీక్షించి డిజైన్ రూపొందిస్తామన్నారు.. 46 పార్కులు నెల్లూరు సిటీలో సిద్ధం చేశామని సంతోషం వ్యక్తం చేశారు.. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ అవార్డులను ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు..సూపర్ స్వచ్ లీగ్ అవార్డుల కేటగిరీ(జనాభా ప్రాతిపదికన)

10 లక్షల కంటే ఎక్కువ జనాభా కేటగిరీలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వచ్చిందని ...3లక్షల నుంచి 10 లక్షల లోపు కేటగిరీ లో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఉందన్నారు..50 వేల నుంచి 3 లక్షల జనాభా కేటగిరీలో తిరుపతి మునిసిపల్ కార్పోరేషన్ కు అవార్డులు ప్రకటించారన్నారు. అదేవిధంగా మినిస్టీరియల్ అవార్డ్(స్పెషల్ కేటగిరీ) – గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్...మినిస్టీరియల్ అవార్డ్(స్టేట్ లెవెల్) – రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ కు వచ్చాయని..రాష్ట్రానికి ఐదు అవార్డులు రావటం సంతోషంగా ఉందన్నారు..వచ్చే ఏడాదికి మరిన్ని అవార్డులు సాధించేందుకు కృషి చేస్తానన్నారు..నెల్లూరు సీటీ లో స్వీపింగ్ మిషన్ లతో రోడ్లు శుభ్రం చేస్తున్నామని మరో..28 స్వీపింగ్ మిషన్స్ కూడా కార్పొరేషన్ కి కేటాయించామని తెలిపారు..ఎండ్ టు ఎండ్ రోడ్ల పనులు పూర్తి చేసి మిషన్ లతో శుభ్రం చేసే కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్.. టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ .నగర టీడీపీ అధ్యక్షులు మామిడాల మధు ,కార్పొరేటర్లు శ్రీకాంత్ రెడ్డి,కర్తం ప్రతాప్ రెడ్డి,పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రామ్మూర్తి ,పెద పెంచల ప్రసాద్ ,ట్రెజరర్ ప్రసాద్ కమిటీ సభ్యులు ,వాకర్స్ పాల్గొన్నారు .

# అభివృద్ధి అడుగులు.. ఇంటికే చేరిన చంద్రన్న హామీలు

**ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే దిశగా చర్యలు - పేదలకు ఇళ్లు, యువతకు ఉద్యోగాలు సీఎం ప్రధాన లక్ష్యం**

**- వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**కోటబొమ్మాళి, జూలై 13(ఎల్లో సింగం):**
తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే ఎన్నికల హామీలను అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నదని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆదివారం నారాయణవలస గ్రామంలో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు.

మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజనరీ నేతగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. "ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా హామీలను నిలబెట్టుకున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఉచిత ఇసుక, పెంచిన పింఛన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అన్నీ ప్రజల కోసం తీసుకొచ్చినవే" అని తెలిపారు. ఈ నెలలోనే వితంతువులకు పెన్షన్లు అందజేస్తామని స్పష్టం చేశారు.

**ప్రజల స్పందన చక్కటి నిదర్శనం:**

స్థానికులు మంత్రిని చూసి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, "ఇప్పుడైనా మేము స్వేచ్ఛగా ఉన్నాం. తల్లికి వందనం, పింఛన్ పథకాలు, ఉచిత బస్సు ప్రయాణం వంటి విధానాలు మమ్మల్ని గౌరవిస్తున్నాయి," అంటూ హర్షం వ్యక్తం చేశారు. మంత్రిని తమ ఇళ్లకు ఆహ్వానించి, అభినందనలు తెలిపారు.

**గత ప్రభుత్వ వైఫల్యాలను ధ్వంసం చేస్తున్నాం:**

గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్థవ్యస్థంగా మారిందని మంత్రి విమర్శించారు. "11 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని మూలాలు ముట్టించారు. కానీ ప్రస్తుతం చంద్రబాబు నాయకత్వంలో అన్నిరంగాల్లో సమతుల్య అభివృద్ధి జరుగుతోంది," అని స్పష్టం చేశారు.

**స్మార్ట్ పాలన వైపు తెలంగాణ పక్క రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి:**

సంపూర్ణ స్థాయిలో కూటమి ప్రభుత్వం పాలనను ప్రజల గుండెల్లోకి తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం జరుగుతోందని, ఇది భవితరాల భవిష్యత్తుకి బలమైన పునాది వేసే ప్రయత్నమని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో పీఎస్ఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీప కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

**మీరు పంపవలసినవి:**


1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com

### ఈ నెల 26 నుంచి 30 నుంచి

# సింగపూర్‌కు సీఎం బృందం

- **పెట్టుబడుల కోసం కీలక మిషన్**
- **నగర సుందరీకరణ, సాంకేతిక మార్పులపై చర్చలు**
- **అమరావతి ఒప్పందాల పునర్విమర్శ ఆసక్తికర అంశం**
- **ఢిల్లీలో కేంద్ర మంత్రులతో కీలక సమావేశాలు**
- **ఏపీ అభివృద్ధికి అంతర్జాతీయ భాగస్వామ్యం**




**అమరావతి, జూలై 13(ఎల్లో సింగం):**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని అధికార బృందం ఈ నెల 26 నుండి 30 వరకు సింగపూర్‌లో పర్యటించనున్నారు. రాజకీయ, వ్యవస్థీకృత, వ్యాపార వర్గాలతో చంద్రబాబు బృందం సమావేశం కానుంది. నగరాల ప్రణాళిక, నగర సుందరీకరణ, ఉద్యానవనాలు, ఓడరేవులు, మౌలిక వసతుల కల్పన, భవిష్యత్తు సాంకేతికతను అందిపుచ్చుకోవడం వంటి అంశాలపై చర్చలు జరపనున్నారు. సీఎం చంద్రబాబు వెంట మంత్రులు నారా లోకేశ్, నారాయణ, టీజీ భరత్, అధికారులు కాటమనేని భాస్కర్, ఎన్ యువరాజ్, కార్తికేయ మిశ్రా, కె కన్నబాబు, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డునుంచి సాయికాంత్ వర్మ పాల్గొంటున్నారు.

రాష్ట్రాభివృద్ధికి అవసరమైన పెట్టుబడులను ఆకర్షించడం, అంతర్జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను విస్తరించడమే సీఎం టీం ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది. పర్యటనలో ప్రధానంగా ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో సమావేశమైన ఏపీకి ఆహ్వానించడంతోపాటు, ఏపీ సర్కారు రూపొందించిన పాలసీనలను వివరించి పెట్టుబడులను ఆకర్షించే అంశాలపై చర్చించే అవకాశం కనిపిస్తోంది. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు, ప్రముఖ వ్యాపార సంస్థల డెలిగేట్లతో సీఎం టీం భేటీలు నిర్వహించే అవకాశం లేకపోలేదు. రాష్ట్రంలోవున్న పెట్టుబడి అవకాశాలను వివరించడం.. ఏపీ ప్రభుత్వం అందిస్తున్న విస్తృత ప్రోత్సాహకాలను వివరిస్తారు. ముఖ్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధనం, స్పేస్ రంగం, మౌలిక సదుపాయాలువంటి రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు చురుకుగా ప్రయత్నించనున్నారు.

రాష్ట్ర విభజన తర్వాత ఆర్థికంగా పునరుద్ధరణలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు చంద్రబాబు విదేశీ పర్యటనలను కార్యాచరణగా మలచుకున్నారు. గతంలో విదేశీ పర్యటనల ద్వారా పెట్టుబడులు సాధించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సఫలమయ్యారు. అలాగే, సింగపూర్ పర్యటన ద్వారా ఆ దేశంతో సంబంధాలను బలోపేతం చేయడంతోపాటు, అక్కడి అభివృద్ధి మోడళ్లను కూడా అధ్యయనం చేసి.. రాష్ట్రంలో అమలు చేసే అవకాశాలున్నాయి. ఇది రాష్ట్రానికి ఆర్థిక ప్రగతితో పాటు, సాంకేతిక మార్గదర్శకత్వాన్ని కూడా కల్పించనుంది. అలాగే, నగర ప్రణాళిక, నగర సుందరీకరణ, ఉద్యానవనాలు, ఓడరేవులు, మౌలిక వసతుల కల్పనతోపాటు భవిష్యత్ సాంకేతికతను అందిపుచ్చుకోవడం తదితర అంశాలపై చంద్రబాబు సారథ్యంలోని బృందం.. సింగపూర్‌లోని వివిధ రంగాల ప్రముఖులతో చర్చించే అవకాశాలు ఉన్నాయి. పర్యటన వివరాలను తెలుపుతూ.. పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

2014 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత.. రాష్ట్ర రాజధానిగా గుంటూరు జిల్లాలోని తుళ్లూరు, వెలగపూడి తదితర 29 గ్రామాలను ఎంపిక చేసింది. రాజధాని అమరావతి నిర్మాణం కోసం అప్పటి సీఎం చంద్రబాబు... నాటి సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నారు. తిరిగి 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీని ప్రజలు గెలిపించడంతో.. గద్దెనెక్కిన జగన్ 'రాజధాని అమరావతి'ని నిర్లక్ష్యం చేశారు. ప్రతిపక్ష నేతగా రాజధాని అమరావతికి మద్దతు ప్రకటించిన జగనే.. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మాట, మడం రెండూ తిప్పేశారు. ఏపీకి మూడు రాజధానులంటూ అసెంబ్లీ సాక్షిగా కొత్తపాట అందుకోవడంతో.. టీడీపీ ప్రభుత్వం, సింగపూర్ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలన్నీ వెనక్కిపోయాయి. జగన్ ప్రకటనతో రాజధాని అమరావతికి భూములిచ్చిన రైతులు ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు చేపట్టారు. ప్రజలపట్ల నాటి జగన్ ప్రభుత్వం అత్యంత కర్కశంగా వ్యవహరించింది. తిరిగి 2024లో అసెంబ్లీ ఎన్నికలలో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి కూటమిగా విజయం సాధించాయి. చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువుదీరిన క్రమంలో రాజధాని అమరావతి పనులు మళ్లీ పరుగందుకున్నాయి. అటు కేంద్రం అందిస్తోన్న సహకారంతో రాజధాని అమరావతి నిర్మాణ పనులు శరవేగంగా సాగుతోన్న సమయంలో.. సీఎం చంద్రబాబు తన కేబినెట్ సహచరులతోపాటు ఉన్నతాధికార ప్రతినిధి బృందంతో సింగపూర్ పర్యటనకు శ్రీకారం చుట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు ఢిల్లీకి పయనమవుతున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా కేంద్రంలోని పెద్దలను కలిసి రాష్ట్రంలో చేపడుతోన్న వివిధ ప్రాజెక్టులను వివరించి.. కేంద్ర గ్రాంట్లపై చర్చించనున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయలతోపాటు, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్‌తో సీఎం చంద్రబాబు సమావేశాలు నిర్వహిస్తారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం– బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చిస్తారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చించనున్నారు. 15న మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతో ముఖ్యమంత్రి వరుసగా భేటీ అవుతారు. 16న కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్‌లో కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ప్రత్యేకంగా భేటీ అవుతారు. ఇతర కార్యక్రమాలు సైతం ముగించుకుని.. 17న ఉదయం 9.30కు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి చేరుకుంటారు.

# ఏపీకి ఓడీ-ఓపీ అవార్డుల పంట

- **రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**
- **రాష్ట్రానికి 10 ఓడీ-ఓపీ అవార్డుల రాక..**
- **7 చేనేత, హస్తకళల ఉత్పత్తులకు..**
- **మరో రెండు వ్యవసాయ రంగానికి...**
- **రాష్ట్రాల విభాగంగా మరో అవార్డుకు ఏపీ ఎంపిక**
- **14న(రేపు) న్యూఢిల్లీలో అవార్డుల ప్రదానం**
- **మరిన్ని ఉత్పత్తులకు ఓడీ-ఓపీ గుర్తింపునకు కృషి**
- **వచ్చే నెల 7న నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం అమలు**
- **అదే రోజు త్రిఫ్ట్ ఫండ్ నిధులు కూడా విడుదల**
- **రాష్ట్రంలో మరిన్ని ఆప్కో షో రూమ్‌ల ఏర్పాటు : మంత్రి సవిత**



**పెనుకొండ/సత్యసాయి, జూలై 13(ఎల్లో సింగం):**
వన్ డిస్ట్రిక్ట్ – వన్ ప్రొడక్ట్(ఓడీ – ఓపీ)కింద ఆంధ్రప్రదేశ్ నుంచి తొమ్మిది ఉత్పత్తులకు అవార్డులు వచ్చినట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తొమ్మిది ప్రొడక్టుల్లో ఏడు ఉత్పత్తులు చేనేత, హస్త కళలకు చెందినవి కాగా, రెండు వ్యవసాయ రంగానికి సంబంధించినవని వెల్లడించారు. వన్ డిస్ట్రిక్ట్ – వన్ ప్రొడక్ట్ విభాగంలో జాతీయ స్థాయిలో మూడు రాష్ట్రాలు ఎంపిక కాగా, అందులో ఏపీకి మరో అవార్డు వచ్చిందని ఆమె ఆనందం వ్యక్తంచేశారు. పెనుకొండలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రోత్సాహంతో రాష్ట్రంలో చేనేత పరిశ్రమ, హస్త కళలు అభివృద్ధి దిశగా పరుగులు తీస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో వన్ డిస్ట్రిక్ట్ – వన్ ప్రొడెక్ట్ కింద రాష్ట్రం నుంచి తొమ్మిది ఉత్పత్తులు కేంద్ర ప్రభుత్వం అవార్డులు ప్రకటించిందన్నారు. వాటిలో ఏడు ఉత్పత్తులు చేనేత, హస్త కళలకు చెందినవన్నారు. వాటిలో విజయనగరం జిల్లా నుంచి బొబ్బిలి వీణ, అనకాపల్లి జిల్లా నుంచి ఏటికొప్పాక బొమ్మలు, కాకినాడ నుంచి పెద్దాపురం సిల్క్ శారీ, బాపట్ల నుంచి చీరాల సిల్క్ శారీ, తిరుపతి నుంచి వెంకటగిరి శారీ, నర్సాపూర్ అల్లికల కుట్టు, సత్యసాయి జిల్లా నుంచి ధర్మవరం పట్టు చీరలు ఉన్నాయన్నారు. వ్యవసాయ రంగం నుంచి గుంటూరు మిర్చి, శ్రీకాకుళం నుంచి జీడిపప్పు ఎంపికయ్యాయన్నారు. ఓడీ ఓపీ విభాగంలో జాతీయ స్థాయిలో ఏపీకి మరో అవార్డు వచ్చినట్లు తెలిపారు. ఏ విభాగంగా అవార్డు వచ్చిందో సోమవారం అవార్డుల ప్రదానోత్సవంలో ప్రకటిస్తారని మంత్రి వెల్లడించారు. న్యూఢిల్లీలోని భారత మండపంలో నిర్వహించే కార్యక్రమంలో ఓడీ–ఓపీ అవార్డులను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చేతుల మీదుగా అందజేయనున్నారన్నారు. ఈ అవార్డుల స్వీకరణకు తనతో పాటు ఆయా జిల్లాల కలెక్టర్లు, కళాకారులు ఆదివారం బయలుదేరి వెళుతున్నట్లు మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రాష్ట్రానికి పది అవార్డు రావడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు.

### మరిన్ని ఉత్పత్తలకు ఓడీఓపీ...

రాష్ట్రంలో మరిన్ని ఉత్పత్తులకు వన్ డిస్ట్రిక్ట్ – వన్ ప్రొడక్ట్ గుర్తింపు తీసుకురాడానికి తీవ్రంగా కృషి చేస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఇదే విషయమై ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకెళ్లారన్నారు. కడపలో అరటి, చిత్తూరు టమోటా, అనంతపురం వేరు శనగ ఉత్పత్తులను వన్ డిస్ట్రిక్ – వన్ ప్రొడెక్టు కింద ఎంపిక చేసేలా కృషి చేస్తున్నామన్నారు.

### అవార్డులతో అమ్మకాలకు ఊతం

రాష్ట్రంలో ప్రతి జిల్లా నుంచి ఓడీ ఓపీ ఉత్పత్తుల ఉండేలా ప్రణాళికలు రచించినట్లు మంత్రి సవిత తెలిపారు. ఇందుకోసం చేనేత, హస్త కళాకారులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఓడీఓపీ అవార్డులతో రాష్ట్రంలో చేనేత, హస్త కళలకు మరింత ప్రోత్సాహం లభించనుందన్నారు. ఈ అవార్డులు కళాకారుల్లో నూతన ఉత్సాహం తీసుకురావడంతో పాటు ఉత్పత్తుల అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఓడీఓపీ అవార్డుల సాధన వెనుక సీఎం చంద్రబాబుతో పాటు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు.

### వచ్చే నెల 7 నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్

ఆగస్టు ఏడో తేదీన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మగ్గాలున్న చేనేతలకు 200 యూనిట్లు, మరమగ్గాలున్న వారికి 500 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకం ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. అదే రోజు త్రిఫ్ట్ ఫండ్ నిధులు కూడా విడుదల చేయనున్నామన్నారు. గడిచిన ఎన్నికల ముందు చేనేతలకు ఉచిత విద్యుత్ అందిస్తామని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ మాటిచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయబోతున్నామన్నారు.

### మరిన్ని ఆప్కో షోరూమ్‌ల ఏర్పాటు

చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి సవిత తెలిపారు. ఇప్పటికే ఈ కామర్స్ ద్వారా చేనేత వస్త్రాల అమ్మకాలు ప్రారంభించామన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆప్కో షో రూమ్ లున్నాయని, మరిన్ని షో రూమ్‌ల ఏర్పాటు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఆప్కో షోరూమ్‌ల ఏర్పాటుతో చేనేత ఉత్పత్తులు మరింత పెరిగే అవకాశముందని, దీనివల్ల నేతన్నలకు ఆర్థిక భరోసా లభిస్తుందని మంత్రి సవిత తెలిపారు.

# కూటమి పాలనతో పేదల బతుకుల్లో వెలుగులు

**- ఎన్ని ఆటకాలు కలిగించిన అభివృద్ధి..సంక్షేమం ఆపలేరు**
**- ఫ్యాక్షనిజంకు జగన్ వంత పాడుతున్నారు**
**- అభివృద్ధిని అడ్డుకునేందుకు జగన్ కుతంత్రాలు**
**-సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి సుభాష్, ఎంపీ హరీష్**





**రామచంద్రపురం, జులై 13: ఎల్లో సింగం న్యూస్:**
జగన్ ఎన్ని కుతంత్రాలు వేసినా రాష్ట్రంలో అభివృద్ధిని ఆపలేరని, ఫ్యాక్షనిజం కు వంత పాడుతూ జైలు యాత్రలు చేస్తూ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ లు విమర్శించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇరువురు రామచంద్రపురం లోని పామర్రు గ్రామం లో ఇంటింటా ప్రచారం చేసి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. అనంతరం డాక్టర్ బి ర్ అంబేద్కర్ విగ్రహం నికి పూల మాలల వేసి నివాళులు అరిపించారు.ప్రజల అభిప్రాయాలను మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. ముందుగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమానికి సమానం ప్రాధాన్యం ఇచ్చామన్నారు. కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. గత ఐదేళ్లలో కృరమైన పరిపాలనకు ప్రజలు భీతి చెందారన్నారు. తన పాలన నచ్చితేనే ఓట్లు వేయాలని ఎన్నికల్లో ప్రజలతో జగన్ అన్నారని, పాలన నచ్చలేదని అందుకే ప్రజలు వైసీపీని 11 సీట్లే కే పరిమితం చేశారని అయినా బుద్ధి రాలేదని మండిపడ్డారు. మాదక ద్రవ్యాలు, అసాంఘిక కార్యకలాపాలు చేసేవారని, జైలులో ఉన్న వారిని పరామర్శించడానికి జగన్ వెళుతూ కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ఆయన విమర్శించారు. సింగయ్య అనే వైసీపీ కార్యకర్త జగన్ కారుకిందపడి మరణిస్తే అతడిని పక్కకు తీసి మానవత్వం లేకుండా జగన్ వెళ్ళి పోయాడని మంత్రి సుభాష్ గుర్తు చేశారు. వైసీపీ పాలనలో అమర్ రాజా, కియా వంటి పెద్ద కంపెనీలను రాష్ట్రం నుంచి తరిమేశాడని, కియా కార్ల పరిశ్రమకు ఆటంకాలు కలిగించాడని, కమీషన్ల కోసం కక్కుర్తి పడి పరిశ్రమలు రాకుండా చేశాడని మంత్రి సుభాష్ ధ్వజమెత్తారు. కూటమి పాలనలో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, రానున్న మూడేళ్లలో 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ను సువర్ణాంధ్రగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన చెప్పారు. జగన్ ఇప్పటికీ మారలేదని రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అరాచకం సృష్టించాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని, పెద్ద సైకోతో పాటు ఎక్కడికక్కడ పిల్ల సైకోలు తయారయ్యారని ఆయన మండిపడ్డారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికీ వెళుతుంటే చైతన్యవంతులైన ప్రజలు ఆశీర్వదించి ఆదరిస్తున్నారని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పనులు సాగుతున్నాయి అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కాకుండా కృషి చేసాం అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్,ఆర్అండ్ బి ద్వారా రోడ్లన్నీ బాగు చేసామన్నారు. కూటమి పాలనలో పెన్షన్ రూ.4 వేలు ఇవ్వడం, తల్లికి వందనం, దీపం కూటమి పాలనలో పెన్షన్ రూ.4 వేలు ఇవ్వడం, తల్లికి వందనం, దీపంపథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్, డీఎస్సీ, త్వరలో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం అమలు చేస్తున్నామన్నారు. వైసీపీ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితమైనా వారు ఇప్పటికీ ఆత్మ పరిశీలన చేసుకోవడంలేదని ఆయన మండిపడ్డారు. జగన్ హయాంలో రాష్ట్రం ఆర్థిక పతనానికి గురైంది అన్నారు. ఇలాంటి వైసీపీ మళ్ళీ వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందదని ప్రజలే చెబుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, నియోజకవర్గ, మండల నాయకులు, పామర్రు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# చీరాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

## -బాధితులకు రూ. 40,05,874 అందజేసిన ఎమ్మెల్యే మద్దులూరి



**చీరాల ఎల్లో సింగం న్యూస్:**
చీరాల ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారి చొరవతో సీఎం సహాయ నిధి నుండి 46 మంది లబ్ధిదారులకు రూ 40,05,874/- పంపిణీ చేయడం జరిగింది.

**బాధితులకు అండగా సీఎం సహాయనిధి**

చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో 46 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన రూ 40,05,874/- %జవీ=ఖీ% చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అని అన్నారు.అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని అన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి , చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ కోటాలో త్రిపుల్ ఐటిలో ప్రవేశానికి అర్హత సాధించిన తులసి ప్రియ



**చల్లపల్లి ఎల్లో సింగం న్యూస్:**
చల్లపల్లి : రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆప్ నాలెడ్జ్ టెక్నాలజీ రెండవ విడత ఫలితాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ కేటగిరీలో బంటుమిల్లి మండలం పెదతుమ్మిడి హైస్కూల్ విద్యార్థిని బళ్ళా తులసిప్రియ ఒంగోలు క్యాంపస్ కి ఎంపికైనట్లు పురిటిగడ్డ జడ్పీహైస్కూల్ ప్లస్ తెలుగు అధ్యాపకురాలు ఓలేటి ఉమాసరస్వతి తెలిపారు. పెదతుమ్మిడి పాఠశాలలో పనిచేసిన సమయంలో స్కౌట్స్ గైడ్స్ టీచర్ గా పనిచేసిన ఉమాసరస్వతి తులసిప్రియను ప్రతిష్టాత్మక నేషనల్ జంబోరి క్యాంప్ కు తీసుకువెళ్లటం, పురిటిగడ్డకు బదిలీపై వచ్చిన తర్వాత సైతం స్కౌట్స్ గైడ్స్ టీచర్ గా పనిచేసిన ఉమాసరస్వతి తులసిప్రియను ప్రతిష్టాత్మక నేషనల్ జంబోరి క్యాంప్ కు తీసుకువెళ్లటం, పురిటిగడ్డకు బదిలీపై వచ్చిన తర్వాత సైతం రాజ్యపురస్కార్ సర్టిఫికెట్ బహూకరణకు తీసుకువెళ్లటంతోపాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ యాక్టివిటీస్ పట్ల ఆ విద్యార్థులను ప్రోత్సహించారు. తులసిప్రియకు త్రిపుల్ ఐటి సీటు స్కౌట్స్ అండ్ గైడ్స్ కేటగిరీలో రావటం పట్ల గైడ్ టీచర్ ఉమాసరస్వతి, స్టేట్ సెక్రటరీ రజియా, స్కౌట్స్ అండ్ గైడ్స్ డిస్ట్రిక్ట్ కమీషనర్ విజయలక్ష్మి, జాయింట్ సెక్రటరీ లలిత్ మోహన్, సుభాషిణి, ఏఎస్వో సి.భాస్కర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థినికి అభినందనలు తెలి పారు.

# కైకలూరులో సుపరిపాలనలో - తొలి అడుగు 4.1 కార్యక్రమం



**కైకలూరుఎల్లో సింగం న్యూస్:**
ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు 117,128 వ బూత్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు - ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు - విద్యా ఐ.టి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి సారథ్యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి ఛైర్మన్ - మాజీ మంత్రి వర్యులు - కైకలూరు నియోజకవర్గ పెద్దాయన - శాసనభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి " సుపరిపాలన లో - తొలి అడుగు 4.1 కార్యక్రమంలో " పాల్గొని సంవత్సరకాలం లో ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వ కార్యక్రమాలను వివరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పి.రాధకృష్ణ,పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్,మండల టిడిపి మైనారిటీ సెల్ అధ్యక్షులు గఫూర్ ఖాన్,పెచ్చెటి శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంటలకు బీమా చేయడంతో ప్రయోజనం

**- జిల్లాలో వరి, మొక్కజొన్న, పత్తి, అరటి పంటలకు బీమా కవరేజీ**

**- జూలై 15 లోగా పత్తి, అరటి పంటలకు బీమా ప్రీమియం చెల్లించాలి**

**- జూలై 31లోగా మొక్కజొన్న ప్రీమియం, ఆగస్టు 15లోగా వరి పంట ప్రీమియం చెల్లించాలి**

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి : రైతులు పంటలకు బీమా చేయడంతో ప్రయోజనం కలుగుతుందని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రైతులకు పంట భీమా పథకాన్ని అమలు చేస్తున్నాయని ఆయన చెప్పారు. ఈ మేరకు ఆదివారం వ్యవసాయ శాఖ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. బీమాపై రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద రైతులకు తక్కువ ప్రీమియం చెల్లింపుతో బీమా పథకం అమలు జరుగుతుందని ఆయన చెప్పారు. ఫసల్ బీమా యోజనను ఇఫ్కో టోకియో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, టాటా ఏఐజి ఇన్సూరెన్స్ కంపెనీలు ఆధ్వర్యంలో జరుగుతోందన్నారు. తుఫానులు, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వలన పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. వాతావరణ అంశాల ఆధారంగా సంభవించే పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఎంపిక చేసిన పంటలను సాగు చేస్తూ నిర్ణీత సమయంలో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కౌలు రైతులతో సహా రైతులు అందరూ బీమా పథకంలో చేరడానికి అర్హులని ఆయన తెలిపారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, వ్యాధుల ఎంపిక చేసిన పంటలను సాగు చేస్తూ నిర్ణీత సమయంలో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కౌలు రైతులతో సహా రైతులు అందరూ బీమా పథకంలో చేరడానికి అర్హులని ఆయన తెలిపారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, వ్యాధుల వల్ల కలిగే పంట నష్టాలకు ఈ పథకం రైతులకు ఆర్థిక సహాయం, బీమా కవరేజీని అందిస్తుందన్నారు. ఎంపిక చేసిన పంటలకు బీమా చేసిన మొత్తానికి రెండు శాతం, వాణిజ్య - ఉద్యాన పంటలకు 5 శాతం చెల్లించాలని చెప్పారు. వాస్తవ ప్రీమియంలో రైతు చెల్లించగా మిగిలిన మొత్తాన్ని బీమా సంస్థలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లిస్తాయని ఆయన తెలిపారు. రైతులు వరి పంటకు ఆగస్టు 15వ తేదీ లోగా, మొక్కజొన్న పంటకు జూలై 31వ తేదీ లోగా ప్రీమియం చెల్లించాలని చెప్పారు. పత్తి, అరటి పంటల బీమా జూలై 15వ తేదీ లోగా చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. పార్వతీపురం మన్యం జిల్లాలో వరి పంటకు ఎకరాకు రూ.40 వేలు ప్రీమియం చెల్లించాలని, అయితే రైతులు తమ వాటాగా రూ.8 వందలు చెల్లిస్తే సరిపోతుందని, మిగిలిన మొత్తం ప్రభుత్వం చెల్లిస్తుందని వివరించారు. మొక్కజొన్న పంటకు ఎకరాకు రూ.33 వేలు కాగా రైతు వాటా రూ.330 అన్నారు. పత్తి పంటకు ఎకరాకు రూ.1923 ప్రీమియం కాగా రైతు వాటా క్రింద రూ.98 చెల్లించాలని, అరటి పంటకు రూ.3036 కాగా రైతు వాటా క్రింద రూ.152 చెల్లించాలని ఆయన చెప్పారు. రైతులు ప్రీమియంను తమ సమీపం లోని కామన్ సర్వీస్ సెంటర్ ల సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్/ పిఏసి ఎ పోస్ట్ ఆఫీసుల ద్వారా రైతుల ఆధార్, భూమి/కౌలు కార్డు, పంట వేసిన ధ్రువ పత్రాన్ని, బ్యాంకు వివరాలకు సంబంధించిన పత్రాలను సమర్పించి ఆన్ లైన్ ద్వారా ప్రీమియం చెల్లించి రసీదు పొందవచ్చన్నారు. నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ ద్వారా నేరుగా వెబ్సైట్లో / మొబైల్ అప్ ద్వారా కూడా నమోదు కావచ్చని ఆయన పేర్కొన్నారు. దిగుబడి ఆధారిత పంటల విషయంలో, పంటకోత ప్రయోగాల ద్వారా లెక్కించిన వాస్తవ దిగుబడిని, గత ఏడు సంవత్సరాల దిగుబడి ఆధారంగా లెక్కించిన హామీ దిగుబడితో పోల్చి, వాస్తవ దిగుబడి తగ్గినపుడు సంబంధిత బీమా యూనిట్ కు నష్ట శాతం వర్తింపజేస్తుందని ఆయన వివరించారు. వాతావరణ ఆధారిత పంటల విషయంలో, వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలి వేగం, సాపేక్ష ఆర్ద్రత వంటి వాతావరణ అంశాల ఆధారంగా పంట నష్టాన్ని అంచనా వేసి, వాతావరణ ఆధారిత పంటల విషయంలో, వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలి వేగం, సాపేక్ష ఆర్ద్రత వంటి వాతావరణ అంశాల ఆధారంగా పంట నష్టాన్ని అంచనా పంట నష్టాన్ని అంచనా వేసి, ఆయా మండలాల పరిధిలో బీమా పరిహారం లెక్కించి చెల్లించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.



**రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు**

రైతులు ఎటువంటి దళారులని, మధ్య వర్తులని నమ్మి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. పంట వేసిన ధ్రువపత్రం జారీ నిమిత్తం కూడా ఎటువంటి మొత్తాన్ని రైతు సేవ కేంద్రం లోని సిబ్బందికి చెల్లించనవసరం లేదని ఆయన చెప్పారు. చివరి నిమిషంలో ఏర్పడే రద్దీ, అనూహ్యంగా తలెత్తే సాంకేతిక సమస్యలు దృష్టిలో ఉంచుకుని రైతులు గడువు తేదీ ముందుగానే తమ ప్రీమియం చెల్లింపు చేసి తగు రసీదు పొందాలని సూచించారు. బీమా వేసిన పంట వివరాలు ఇ - పంట లో సక్రమంగా నమోదు అయ్యాయో లేదో సరిచూసుకోవాలని ఆయన కోరారు. తద్వారా దరఖాస్తుల పూర్తి ఆమోదం సులభంగా జరుగుతుందన్నారు. వివరాలకు రైతు సేవా కేంద్రం, వ్యవసాయ కార్యాలయం, ఉద్యానవన కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. వరి, మొక్కజొన్న పంటల ఫసల్ బీమా యోజన వివరాలకు టాటా ఏఐజి ఇన్సూరెన్స్ కంపెనీ క్లస్టర్ మేనేజర్ పి అప్పన్న నాయుడు (9951142337) ఫోన్ నంబరు సంప్రదించవచ్చని తెలిపారు. పత్తి, అరటి ఫసల్ బీమా యోజన వివరాలకు ఇఫ్కో టోకియో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులకు, టోల్-ఫ్రీ నంబర్ 14447, వ్యవసాయ శాఖ 155251 కు ఫోన్ చేయవచ్చునని లేదా వాట్సాప్ నెంబర్ 7065514447 ద్వారా సంప్రదించవచ్చని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# నాయకుడిగా కాదు సేవకుడిగా ఇంటికొచ్చాను

**-ప్రజల సాక్షిగా ప్రతి ఒక్క హామీని నిలబెట్టుకునే బాధ్యత నా మీదే**

**-మీ ఇంటి తలుపు దగ్గర నిలబడి, మీరడిగే ప్రతిప్రశ్నకు సమాధానం చెప్పగల ధైర్య నాకుంది.**

**-ఇంటింటికీ నడిచి ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తా.**

**-ప్రతి ఇంటి బాధ నాకు తెలుసు ప్రతి సమస్యకు పరిష్కారం నా బాధ్యత**

**-అర్హత ఉన్నవారికి న్యాయం చేయడమే నిజమైన సంక్షేమం.**

**-పాలనలో పారదర్శకత - కూటమి ప్రభుత్వం మీద ప్రజలకు విశ్వాసముంది.**

**-రాష్ట్రంలో చంద్రబాబు-పవన్ల కలయికఅభివృద్ధికి మార్గం.**

ధర్మవరం, ఎల్లో సింగం ప్రతినిధి : "ధర్మవరంలో ఎన్నాళ్లుగానో పేరుకుపోయిన సమస్యలను తెలుసుకోవడమే ఈ పాదయాత్ర ముఖ్యోద్దేశం ఇళ్లు మంజూరయ్యాయని చెబుతారు %-% కానీ స్థలం ఎక్కడుందో తెలీదు. పట్టా ఇచ్చారు %-% కానీ దాని స్థితి ఏంటో తెలీదు. ఇలాంటి అనేక సమస్యల్ని ప్రజలు ఎదుర్కొంటున్నారు. నన్ను ఎన్నుకున్న ప్రజల సమస్యల్ని పరిష్కరించాలన్నదే నా సంకల్పం" అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ధర్మవరం పట్టణంలోని 21వ, 22వ వార్డుల్లో ఆదివారం మూడవ రోజు నిర్వహించిన పాదయాత్రలో మంత్రి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను నేరుగా విన్నారు. ఈ పాదయాత్రలో టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ%"% ఇవాళ చాలా మందిని కలిసాను. ఇల్లు మంజూరైంది అని చెబుతున్నారు. కానీ స్థలం ఎక్కడుందో తెలీదు. పట్టా ఇచ్చారు - కానీ ఎక్కడ ఉందో తెలీదు. ప్రజల్లో అస్పష్టత నెలకొందిహౌసింగ్ మరియు సచివాల సిబ్బందిని ఆదేశించడం జరిగింది స్థలాలను గుర్తించి, ఎవరు ఏ ఆప్షన్ కింద ఉన్నారో స్పష్టంగా రికార్డు చేయమని చెప్పడం జరిగింది. ఒక్కొక్కరి సమస్య విషయంలో నిజం తెలుసుకోవడమే పరిష్కారానికి మొదటి అడుగు. పెన్షన్ సమస్యలపై విషయానికొస్తే 75 ఏళ్లు దాటిన వృద్ధులు, వికలాంగులు, అంగవైకల్యం, ఒంటరి మహిళలు %-% ఇవాళ పింఛన్లు లేవంటున్నారు. కారణం ఏంటి? పార్టీకి చెందిన వారంటూ గత ప్రభుత్వం రాజకీయంగా విడదీసింది. ఇది మానవతా విలువలకు విరుద్ధం. అర్హత ఉన్నవారికి పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత. అదే నేను చేస్తున్నాను. అన్యాయంగా తీసేసిన ప్రతి పింఛన్ తిరిగి మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటున్నాను. అమృత్ పథకంలో గతంలో మంజూరైన ట్యాంకుల నిర్మాణాలు పూర్తికాలేదు. అందుకే డైరెక్ట్ పంపింగ్ చేస్తూ తాత్కాలికంగా నీరు ఇస్తున్నాం. కానీ ఇది శాశ్వత పరిష్కారం కాదు. త్వరలో ట్యాంకులు పూర్తవుతాయి. అప్పటివరకు నీటి పంపిణీ యథాశక్తి చేస్తాం. ఆ తర్వాత తాగునీటి సమస్య ఎక్కడా ఉండదు. ఇదే మా కృషి. అలాగే చేనేత సమస్యల విషయానికొస్తే ధర్మవరం చేనేతలకు కొత్త శక్తి ఇవ్వాలనే లక్ష్యంతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్కు కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. కేంద్రం నుంచి రూ.30 కోట్లు, రాష్ట్రం నుంచి రూ.10 కోట్లు కలిపి మొత్తం రూ.40 కోట్లతో ఈ ప్రాజెక్టును చేపడుతున్నాం. మార్కెట్ యార్డులో స్థలాన్ని కేటాయించాం. టెండర్లకు సిద్ధంగా ఉన్నాం. ఇది 20 వేల మందికి ఉపాధిని కల్పించడమే కాక, మార్కెటింగ్ వ్యవస్థ కూడా చేనేతల చేతిలోకి వస్తుంది. అలాగే గత ఐదేళ్లలో పట్టణంలోని ప్రధాన రోడ్లన్నీ పాడయ్యాయి. ఎక్స్‌టెండెడ్ ఏరియాల్లో రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అందుకే 87 కిలోమీటర్ల స్టేట్ హైవే అప్ గ్రేడ్ చేయడానికి ప్రతిపాదనలు పంపించాం. ఇందులో 27 కిలోమీటర్ల బైపాస్ రోడ్ కూడా ఉంది. ధర్మవరం ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తాం. అంతేకాకుండా ఇవాళ ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు %-% ఈ ఒక్క సంవత్సరం కూటమి పాలన చాలా సంతృప్తికరంగా ఉంది అని. వారు ఇప్పటికీ రూ.33,000 కోట్లతో పింఛన్లు, రూ10,000 కోట్లతో తల్లికి వందనం, గ్యాస్ సబ్సిడీలు, రైతులకు మద్దతు వంటి పథకాలను అందచేస్తున్నారన్నారు. మళ్లీ వీటిని అమలు చేయగలిగిన నాయకత్వం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్ రూపంలో జరగనుందన్న విశ్వాసంతో ప్రజలున్నారన్నారు. ఇది మాకు బాధ్యతను మరింత పెంచుతోందన్నారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ ఇవాళ దేశం మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానిగా ఎన్నుకుంది. ఇది యాదృచ్ఛికం కాదు. ఇది ప్రజల విశ్వాసానికి నిదర్శనం. విశ్వనాయకుడిగా ఆయన ప్రపంచానికి నూతన భారతాన్ని చూపిస్తున్నారు. మన రాష్ట్రంలోనూ అదే రీతిగా ప్రజల ఆశలకి తగిన నాయకత్వం అందించేందుకు మేమంతా కృషి చేస్తాం. ఇది ఎలాంటి రాజకీయ విమర్శలకో, వయస్సు మీద కామెంట్లకో స్పందన కాదు. ఇది నిబద్ధతతో చేసే శ్రమకు ప్రతిఫలం. పాదయాత్రలో ప్రజల నుంచి వందలాది వినతులు స్వీకరించిన మంత్రి , వెంటనే వాటిని అధికారులకు అప్పగించి తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజల బాధే నా బాధ. వారి ఆశలే నా లక్ష్యం. నేను మాట ఇచ్చిన దానిని కచ్చితంగా నెరవేర్చే వరకు నడుస్తాను, వింటాను, పోరాడుతాను, అంటూ మంత్రి ధర్మవరం ప్రజల హృదయాలను స్పృశించేలా భరోసా ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో ఈ పాదయాత్రలో టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, టిడిపి పటన అధ్యక్షులు బిజెపి పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్ర, సుధాకర్, ఏపీ సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, మహేష్ చౌదరి, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు అడ్డగిరి శ్యామ, రాష్ట్ర బీసీ మహిళా అధ్యక్షురాలు జయశ్రీ, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, ఎన్డీఏ కూటమి నాయకులు ఫణి కుమార్, పురుషోత్తం గౌడ్, ఓబులేష్, పోతుకుంట రాజు, కేసగాళ్ల శ్రీనివాసులు, రాజారెడ్డి, డిష్ రాజు, ఎన్డీఏ కూటమి మహిళా నాయకురాలు, మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద వర్గాలను ఆదుకుంటున్న కూటమి ప్రభుత్వం

- ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం
- గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- రాజకీయాలకు అతీ తంగా సీఎం సహాయనిధి ద్వారా పేద వర్గాలను ఆదుకుంటున్న ప్రభుత్వం
- రూ.26,19,617 లక్షల చెక్కులను 13 మంది లబ్ధిదారులకు అందజేసిన మంత్రి
- చెక్కులు అందుకున్న లబ్ధిదారులు గౌరవ మంత్రి వర్యులకు కృతజ్ఞతలు తెలిపారు

నిమ్మాడ

రాజకీయాలకు అతీ తంగా ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా పేద వర్గాలను కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు అన్నారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం వివిధ అనారోగ్య కారణంగా ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులకురూ. 26,19,617 లక్షల చెక్కులను 13 మంది లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా అందజేశారు. పేద ప్రజల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు నిరంతరం కృషిచేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ నియోజకవర్గం లో ఏ ఒక్కరు వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు పడకూడదని ఆశయంతో నా వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుంది అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యశాలలో లక్షలు ఖర్చుచేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులు ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధి దారులు వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబునాయుడు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన మంత్రి వర్యులకు బాధితులు ప్రత్యేక కృ తజ్ఞతలు తెలిపారు

## చెక్కులుఅందుకున్న లబ్ధిదారుల వివరాలు

వి.రాజారావు, సాలిపేట , కోటబోమ్మాలి, రూ. 98,916, ఎస్.ధర్మారావు, పెంటూరు నందిగాం రూ. రూ.12,8027, పి.చిన్నోడు, గోవిందపురం సంతబోమ్మాళి మండలం, సవరపేట, రూ.5,42,716, బి.హరితి కోటబొమ్మాళి రూ, 69,200, కె. లక్ష్మినారాయణ, ,సంతబోమ్మాళి రూ.68,500, టి. వెంకటకల్కి , రామేశ్వరం టెక్కలి, రూ. 40,000, టి,లక్ష్మణరావు, తిలారు,రూ 48,734, బి.హాసిని, కోటబొమ్మాళి, రూ.6,17,173,కె,అర్జున రావు కోటమ్మాళి మండలం చీపుర్లపాడు, బి.రామారావు, నందిగాం మండలం నౌగాం, రూ. 25, 000, ఎం.ఢిల్లమ్మ లక్కివలస, రూ. 47,388, ఎస్.బాలరాజు, నందిగాం మండలం జల్లపల్లి, రూ.6,09,301,రోహిణి, మరువాడ సంతబొమ్మిళి మండలం, 2,0000, చెక్కులు అందుకున్నారు.





## ఆదివాసి జెఏసి ఉపాధ్యాయ సంఘాలతో ఆత్మీయ సమావేశం

### ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



సీతంపేట జూలై 13(ఎల్లో సింగం)

గిరిజన గ్రామాలు అభివృద్ధి పదంలో తీసుకువెళ్లేందుకు నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే నిమ్మకజయకృష్ణఅన్నారు.అదివారం పాలకొండ కళ్యాణ మండపం లో ఎమ్మెల్యే సమక్షంలో ఏర్పాటు చేసిన ఆదివాసి గిరిజన సంఘాలు ఉపాధ్యాయ నాయకులు ఆత్మీయ సమావేశంనిర్వహించారు.ఈసందర్బంగా గిరిజన సంఘాలు ఉపాధ్యాయ సంఘాల సమస్యలు ఎమ్మెల్యే దృష్టి లో పెట్టగా ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించి ఎందుకు నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గిరిజన ఎమ్మెల్యే గా జీఓ నెంబర్ 3 ని కూడా గిరిజన మంత్రి దృష్టికితీసుకు వెళ్తానన్నారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గిరిజన గ్రామాలు అభివృద్ధి కి పెద్ద పీట వేస్తుంది అన్నారు.ఆగస్టు నెల ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసేందుకు ఆదివాసి సంఘాలు నాయకులు సహకరించాలని కోరారు.అనంతరంఆదివాసి గిరిజన సంఘాలు నాయకులు నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు.ఈకార్యక్రమంలో ఎ ఎంసి చైర్మన్ బిడ్డిక సంధ్యారాణి గిరిజన సంఘాలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు బిడ్డిక శ్రీనివాసరావు మన్మధరావు ఫకీరు ఆరిక సుందరరావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్









రంపచోడవరం(గంగవరం)జులై 13(ఎల్లో సింగం ప్రతినిధి):

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెర్ప్ మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ రావు రంపచోడవరం నియోజకవర్గం తొలిసారి రాగా రంపచోడవరం నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు శ్రీమతి మిరియాల శిరీష విజయభాస్కర్ దంపతులు మరియు కూటమి పార్టీల శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు..రంపచోడవరం నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు శ్రీమతి మిరియాల శిరీష దేవి గారి అధ్యక్షతన జరిగిన సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొండపల్లి శ్రీనివాస్ గారు కూటమి పార్టీల శ్రేణులతో ఇంటింటికి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. కూటమి పార్టీల శ్రేణులతో ఎమ్మెల్యే గారు మరియు మంత్రివర్యులు కార్యక్రమ ప్రారంభం నుంచి చివరి వరకు ప్రజలతో మమేకమవుతూ ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు వెలిబుచ్చిన సమస్యలను స్వయంగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి గారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరిస్తూ కరపత్రాలను ప్రజలకు అందజేశారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ శాసనసభ్యులు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూ రమేష్,వంతల రాజేశ్వరి, మఠం విజయభాస్కర్, గంగవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాము అర్జున్, కార్యదర్శి డి భాను ప్రకాష్, కనిగిరి రాంబాబు, కరకా వెంకటరమణ, గొల్లపూడి పెద్దిరాజు, లోత లక్ష్మణరావు, అప్పన్న రమేష్, తాతారావు, ముచ్చకర్ల శివ ప్రసాద్, ఎమ్ బుజ్జి , వై నిరంజనీదేవి, బాలయోగి, తీగల ప్రభ, డి రాంబాబు, పి వీరబాబు, బిజెపి, జనసేన పార్టీల మండల అధ్యక్షులు నీలాలమ్మ, ఆదిలక్ష్మి, బుల్లియమ్మ అక్కమ్మ సత్య వేణి, ఆదినారాయణ, వెంకటరెడ్డి, అనంత మోహన్, ఎస్ వెంకన్న, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నగరంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి - కోవేలమూడి రవీంద్ర

**గుంటూరు, ఎల్లో సింగం**

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నగరంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని నగర మేయర్ కోవేలమూడి రవీంద్ర తెలిపారు. ఆదివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 42వ డివిజన్లో 53.00 లక్షలతో నవభారత్ నగర్ నందు సి.సి డ్రైన్లు నిర్మించుటకు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గల్లా మాధవి గార్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలో ప్రజావసరాల దృష్టిలో పెట్టుకొని స్థానిక శాసనసభ్యులు పలు అభివృద్ధి పనులు చేయడానికి కృషి చేస్తున్నారన్నారు. వార్డుల వారీగా మౌలిక వసతుల కల్పనలో స్థానిక ప్రజాప్రతినిధుల ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకొని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గుంటూరు నగరంలో అభివృద్ధి పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు, గుంటూరు నగరంతో పాటు నగరంలో విలీన గ్రామాల్లో కూడా అభివృద్ధి పనులు పార్టీలకతీతంగా ప్రాధాన్యతాక్రమంలో నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారంతో గుంటూరు నగరాభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. నగరాభివృద్ధికి నగరంలోని యం.యల్.ఎ లు, యం.యల్.సి లు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులను కలుపుకొని వెళ్తామని, వారి అభిప్రాయాల మేరకు అభివృద్ధి పనులు నిర్వహిస్తామని తెలియచేశారు.పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 42వ డివిజన్లో 53.00 లక్షలతో నవభారత్ నగర్ లో సి.సి డ్రైన్లను నిర్మించుటకు శంకుస్తాపన చేశామన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో త్రాగు నీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నామని, ప్రధానంగా నగరంలో



పారిశుధ్య సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, నగరంలో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు ప్రజారోగ్య అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. గుంటూరు నగరం రాజధానిలో భాగంగా ఉన్నందున నగరాన్ని శుభ్రంగా ఉంచాలన్నారు. అలాగే అభివృద్ధి పనులు చేస్తున్న గుత్తేదార్లు పనులను నిర్దేశిత సమయంలో నాణ్యతాప్రమానాలతో పూర్తి చేయాలన్నారు.

# పోలీస్ శాఖ తరపున శ్రీ అమ్మవారికి ఆషాడ సారే, చీర సమర్పణ

**విజయవాడ, ఎల్లో సింగం**

విజయవాడ నగర పోలీస్ శాఖ తరపున శ్రీ అమ్మవారికి ఆసాడసారే సమర్పించుటకు గొప్ప ఊరేగింపుగా డబ్బులు మరియు వేషధారణల నడుమ విచ్చేసిన పోలీసు వారికి ఆలయ కార్యనిర్వహణాధికారి వి కే సీనా నాయక్ స్పెషల్ గే డిప్యూటీ కలెక్టర్ వారు ఘాట్ రోడ్డు మీదుగా వచ్చి న ఊరేగింపునకు ఎదురెళ్లి ఘన స్వాగతం పలికి అన్ని ఆలయ మర్యాదలతో స్వాగత ఏర్పాట్లు చేసినారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు దంపతులు, ఎడిషనల్ డిసిపి గుణ్ణం రామకృష్ణ ఎడిషనల్ డిసిపి ప్రసన్నకుమార్, వెస్ట్ ఎసిపి దుర్గారావు, ట్రాఫిక్ ఏసీపీ రామచంద్రరావు, సి ఎస్ డబ్ల్యూ ఎస్ పి ప్రసాద్, సీఐ వన్ టౌన్ గురు ప్రకాష్, సీఐ వెంకటేశ్వరరావు ఎస్సై సరళ ఏఎస్ఐ శ్రీను కానిస్టేబుల్స్ 20 మంది 30 పోలీస్ కుటుంబాలు పాల్గొనగా భక్తులను చూపరులను విశేషంగా కార్యక్రమము ఆకట్టుకున్నది.



# ఫోటో జర్నలిస్టుల ఐక్యత తక్షణావశ్యకత

## ఏపీయూడబ్ల్యూజే నేతలు చందు జనార్ధన్, కంచల జయరాజ్

**విజయవాడ, ఎల్లో సింగం**

రాష్ట్రంలో ఫోటో జర్నలిస్టులపై తరచూ జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఫోటో జర్నలిస్టుల ఐక్యత తక్షణ అవశ్యకత అని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స (ఏపీయూడబ్ల్యూజే) మాజీ ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, నూతన ప్రధాన కార్యదర్శి కంచల జయరాజ్ ఉద్ఘాటించారు. విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగిన ఏపీయూడబ్ల్యూజే అనుబంధ ఏపీ ఫోటో జర్నలిస్ట్స అసోసియేషన్ (%ూస్రాజీూ% ) సర్వసభ్య సమావేశం ఆదివారం అధ్యక్షుడు విజయభాస్కర్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వీరు మాట్లాడుతూ ఏపీపీజేఏకి అన్ని వేళలా ఏపీయూడబ్ల్యూజే పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రాజకీయ నాయకులు, మాఫియా ముఠాల నుండి ఫోటో జర్నలిస్టులు తరచూ భౌతిక దాడులకు గురికావడం పట్ల సర్వసభ్య సమావేశంఫోటో జర్నలిస్టులు తరచూ భౌతిక దాడులకు గురికావడం పట్ల సర్వసభ్య సమావేశం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దాడుల నివారణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. సమావేశంలో ఐ.జె.యు కౌన్సిల్ సభ్యుడు ఎస్. కే బాబు, ఏపీయూడబ్ల్యూజే విజయవాడ అర్బన్ యూనియన్ కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు, ఏపీపీజేఏ గౌరవాధ్యక్షులు నారాయణ తదితరులు ప్రసంగించారు. సమావేశంలో ఏపీయూడబ్ల్యూజే నూతన ప్రధాన కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన కంచల జయరాజ్ ను ఏపీపీజేఏ నేతలు సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున ఫోటో జర్నలిస్టులు పాల్గొన్నారు.



### నూతన కార్యవర్గం

సమావేశానంతరం రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఏపీపీజేఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా జీవి నారాయణరావు (ఆంధ్రజ్యోతి), అధ్యక్షులుగా సిహెచ్. వివిస్ విజయభాస్కరరావు (ఆంధ్రపత్రిక), వర్కింగ్ ప్రెసిడెంట్ గా వి.రూబెన్ బెసాలియల్(సాక్షి), ప్రధాన కార్యదర్శి జి మహేష్ (టైమ్స్ ఆఫ్ ఇండియా), కోశాధికారి సిహెచ్ నారాయణరావు(డెక్కన్ క్రానికల్), ఉపాధ్యక్షులు కే. గిరిబాబు (తిరుపతిబి మనం), సుధాకర్ (కర్నూలుబి హంస), కొమ్మూరి శ్రీనివాస్ (ఒంగోలు, హిందూ), సంయుక్త కార్యదర్శులు ఎన్ సాంబశివరావు (సీనియర్ ఫోటో జర్నలిస్ట్), ఎస్ శివకుమార్ (ఆంధ్రజ్యోతి, చిత్తూరు), సిహెచ్.వి. మస్తాన్( హాన్స్ ఇండియా, విజయవాడ), %ఎం% రియాజ్ (సాక్షి, ఏలూరు), మరో 12 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# పిజిఆర్ఎస్ పరిష్కార స్థాయి కోసం “1100”

## వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ పౌర సేవలు

**-జూలై 14 సోమవారం యధావిధిగా పిజిఆర్ఎస్**

**-జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**



**రాజమహేంద్రవరం,ఎల్లో సింగం**

ప్రజా సమస్యలు పరిష్కార కోసం జిల్లా, డివిజన్ మండల స్థాయిలో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ జూలై 14 వ తేదీ సోమవారం యధావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. ప్రజలు తమ అర్జీలను ఇవ్వడం కోసం ఇంటి వద్దనే”1100? మీ-కోసం కాల్ సెంటర్” కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయుటకు మరియు నమోదైన మీ అర్జీ ప్రస్తుత స్థితీ తెలుసుకో వచ్చునని ఆమె తెలిపారు. జూలై 14నవ తేది ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ప్రజల నుంచి పీజీఆర్ఎస్ అర్జీలను అధికారులు జిల్లా , డివిజన్, మునిసిపల్ , మండల, సచివాలయ స్థాయిలో స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం %ఎవవనెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% పోర్టల్ లేదా 1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేసుకునే వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం జరిగిందన్నారు. నేరుగా అర్జీలు ఇవ్వలేని వారు మీ కోసం వెబ్ సైట్ లో ఆన్లైన్ ద్వారా మీ ఫిర్యాదు నమోదు చేయవచ్చు అని ఆమె తెలియ చేశారు. వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 9552300009 ద్వారా ప్రజలకి 500 లకు పైగా పౌర సేవలు పొందవచ్చు అన్నారు. అందుకోసం ప్రజలు వారి సెల్ ఫోన్లు లో ఈ నంబర్ సేవ్ చేసుకోవాలని కోరారు.

# ఈ నెల 14వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, ఎల్లో సింగం**

ఈ నెల 14వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి..



పార్వతీపురంఎల్లో సింగం

పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలంలో చెముడుగూడ, అడ్డంగూడ, తాటిశీల, గ్రామాల్లో ఆదివారం నాడు మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్ గారి ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గారు పాల్గొన్నారు. ముందుగా టీడీపీ నాయకులు, గ్రామస్తులు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే చేశామని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం. పింఛన్ రూ. 1000 పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు పడితే చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛను రూ.4000 వేలకు పెంచారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చాం, మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నాం. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ కూడా అందజేస్తాం అని తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కడ్రక కళావతి, మాజీ సర్పంచ్ రామారావు, కొండలరావు, భాస్కర్ రావు, సదానంద్, రవి, శ్రీను, ఈశ్వర్, మంగయ్య, ప్రకాష్, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్య సాయి ప్రేమ వాహిని రథోత్సవం



తిరుపతి రూరల్ ఎల్లో సింగం

జండా ఊపి ప్రారంభించిన సాయి నగర్ పంచాయతీ సర్పంచ్ డివి రమణ,ట్రస్ట్ సభ్యులు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా గారి శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని ప్రపంచశాంతిని కోరుకుంటూ శ్రీసత్య సాయి ప్రేమవాహిని రథయాత్ర కార్యక్రమం తిరుపతి రూరల్ మండలం సాయి నగర్ గ్రామపంచాయతీ లోని సత్యసాయి నగర్ లో గల ప్రధాన సత్యసాయి మందిరం నుండి అంగరంగ వైభవంగా మేళ తాళాలు ,కోలాటాలు ,భజనలతో బయలుదేరిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాయి నగర్ సర్పంచ్ డి.వి.రమణ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా డి వి రమణ మాట్లాడుతూ ప్రేమ స్వరూపులైనా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా గారు అందరికీ ఉచిత వైద్యం,అందరికీ ఉచిత విద్య అందించడం తెలుగు గంగ నీరు అందించడం లాంటి ప్రజోప యోగమైన ఎన్నో కార్యక్రమాలు చేపట్టి తాను నిజమైన దేవుడునని నిరూపించుకున్నారన్నారు. ఈ ప్రేమ వాహిని కార్యక్రమం ద్వారా ప్రపంచ శాంతిని కోరుకుంటున్నారన్నారు. సత్యసాయి ట్రస్ట్ చైర్మన్ %ూ%.అమర్నాథ్ మాట్లాడుతూ ఈ రథం భారతదేశం అంతటా తిరుగుతుందన్నారు. ఈరోజు పూర్తిగా తిరుపతి నగరంలో తిరుగుతుందని రేపు చిత్తూరు, అటు పిమ్మట కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో తిరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కోఆర్డినేటర్లు సర్వేశ్వరరావు, పాణి, దినేష్ ,రామ్మోహన్, సమితి కన్వీనర్లు లోకనాథ నాయుడు దేవసేన, కృష్ణవేణి ,శ్రీధర్ ,చక్రవర్తి మురళి మరియు వందలాది మంది సత్యసాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం

విజయవాడ, ఎల్లో సింగం

52 వ డివిజన్ స్థానిక బ్రాహ్మణ విధు రావి చెట్టు సెంటర్, నందు డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈగల సాంబ ఆధ్వర్యంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న పాల్గొని చంద్రబాబు నాయుడు చేపట్టిన తల్లికి వందనం, దీపం పథకం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్,యువతకు ఉద్యోగాలు, రైతు సంక్షేమం, అన్నా క్యాంటీన్ పునరుద్ధీకరణ, సంవత్సర పాలనలో రాష్ట్రానికి తేచ్చిన కంపెనీలు పథకాలు పై ప్రజలకు వివరించి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. కార్యక్రమంలో 52 వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు %ూ% ఏడుకొండలు, సీనియర్ నాయకులు గణప రామ, క్లస్టర్ ఇంచార్జ్ నందన్ భవాని ప్రసాద్, సెక్రటరీ గోలి శ్రీనివాసరావు, చీపుళ్ళ వెంకటేశ్వరరావు , గంట రాజు, దుదే అప్పారావు,



తాడిశెట్టి అశోక్, కోసూరు నూకరాజు,నాగోతి వెంకటేష్, రమేష్, రాఘవ, పల్లంటి శీను, దాసరి రమణ, కుంది రాము, బాల సాయి, బోను నరేంద్ర, బాబురావు, గుర్రం వెంకటేశ్వరరావు, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసింది

**-విద్యుత్ శాఖపై రూ. 1.30 లక్షల కోట్ల భారాన్ని మోపింది**

**-భవిష్యత్తులో విద్యుత్ చార్జీలు పెంచే ప్రసక్తే లేదు**

**-గత ప్రభుత్వం ఒక్క మెగావాట్ విద్యుత్ ను కూడా ఉత్పత్తి చేయలేదు**

**-ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**



బద్వేల్, ఎల్లో సింగం

భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలను పెంచే ప్రసక్తి లేదని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల పాలనలో విద్యుత్ శాఖ పై వైసీపీ ప్రభుత్వం రూ. 1.30 లక్షల కోట్లకు పైగా భారాన్ని మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సోలార్ ఎనర్జీకి 7 వేల మెగావాట్లను ఉత్పత్తి చేసినట్లు పేర్కొన్నారు. అయితే గత ఐదేళ్లు అధికారంలో ఉన్న జగన్ రెడ్డి ప్రభుత్వం ఒక్క మెగావాట్ గత ఐదేళ్లు అధికారంలో ఉన్న జగన్ రెడ్డి ప్రభుత్వం ఒక్క మెగావాట్ విద్యుత్తును కూడా ఉత్పత్తి చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తుందని, రాయలసీమ ప్రాంతం గ్రీన్ ఎనర్జీకి అనువైన ప్రదేశమని తెలిపారు. రాయలసీమలో గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులను తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ మేరకు స్పష్టం చేశారు. సీమలో పెట్టుబడులు రావడం కారణంగా యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పన జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను వినియోగించుకోవాలని మంత్రి గొట్టిపాటి కోరారు.

### విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష

బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కడప జిల్లాలో జరుగుతున్న ఆర్డీఎస్ఎస్ పనుల్లో పురోగతిపై అధికారులతో చర్చించారు. అలాగే జిల్లాలో సబ్‌స్టేషన్ల నిర్మాణం, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ, గ్రామీణ ప్రాంతాల్లో లో-ఓల్టేజీ సమస్యలు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు పగటిపూటనే 9 గంటలపాటు నాణ్యమైన విద్యుత్ అందించాలని స్పష్టం చేశారు. గృహాలకు, పరిశ్రమలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు మంత్రి గొట్టిపాటి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# గురుకుల విద్యార్థులతో ఎమ్మెల్యే సరదాగా కాసేపు

**- క్రికెట్ ఆడి విద్యార్థులను ఉత్సాహపర్చిన ఎం.ఎస్.రాజు**

**- హాస్టల్ వసతులపై విద్యార్థులను ఆరా తీసిన ఎమ్మెల్యే**

మడకశిర/రోళ్ల :ఎల్లో సింగం

మడకశిర నియోజకవర్గం, రోళ్ల మండలకేంద్రంలోని రోళ్ల అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులతో స్థానిక ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ శ్రీ ఎం.ఎస్.రాజు గారు సరదాగా గడిపారు. రోళ్ల మండల కేంద్రంలో పర్యటించిన ఎమ్మెల్యే విద్యార్థుల వద్దకు వెళ్లి వారితో కాసేపు క్రికెట్ ఆడారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారిని ఉత్సాహపర్చారు. వారికి హాస్టల్ లో అందుతున్న వసతులపై ఆరా తీశారు. విద్యార్థులకు ఇంకా ఏమైనా సదుపాయాలు, సహాయ సహకారాలు అవసరమా? అని అడిగారు. విద్యార్థులకు తమకు అన్నీ అందుతున్నాయని, తాము ఆనందంగా ఉన్నామని ఎమ్మెల్యే బదులిచ్చారు. ఎమ్మెల్యేతో కరచాలనం చేసేందుకు విద్యార్థులు పోటీపడగా, ప్రతి ఒక్కరితో కరచాలనం చేసి, వారిని ఆప్యాయంగా ఎమ్మెల్యే దగ్గరకు తీసుకున్నారు. బాగా చదువుకోవాలని, ఉన్నతస్థానాలకు వెళ్లాలని ఎమ్మెల్యే కోరారు. తాము బాగా చదివితే పేదరికం నుండి బయటపడవచ్చని, తమ కుటుంబం కూడా సమాజంలో ఉన్నత స్థాయిలో నిలబడుతుందని ఎమ్మెల్యే సూచించారు. బాగా చదువుకుని, మంచి మార్కులు తెచ్చుకుని చదువు చెప్పిన గురువులకు, పాఠశాలకు, తద్వారా రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని కోరారు. తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగాను, ఉపాధ్యాయులతో గౌరవంగా, మర్యాదగా నడుచుకోవాలని తెలిపారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలు, ఆహారం అందించే విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని హాస్టల్ సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యేతో పాటు పార్టీ రాష్ట్రకార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# పథకాల అమలుపై ధైర్యంగా ప్రజాభిప్రాయం తెలుసుకునే ఏకైక నాయకుడు చంద్రబాబే : ప్రత్తిపాటి

- ప్రభుత్వ పథకాలు.. పాలనపై ప్రజల అభిప్రాయం తెలుసుకొని, అధికారులకు..మాకు సూచనలిచ్చే మంచి ముఖ్యమంత్రి : ప్రత్తిపాటి.
- అర్హులైన వారందరికీ పథకాలు అందాలి... ఎవరికైనా అన్యాయం జరిగితే అధికారులే బాధ్యులు : ప్రత్తిపాటి.
- 22, 08, 20,18 వార్డుల్లో ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ప్రజలతో మమేకమైన ప్రత్తిపాటి.





ఇళ్లు లేనివారు లేవని బాధపడుతుంటే, ప్రభుత్వమిచ్చిన ఇళ్లలో ఉండకుండా వాటిని పాడు పెట్టడం సరికాదని, ప్రజలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని, తమ జీవితాలు చక్కదిద్దుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు.సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా పట్టణంలోని 22, 08, 20,18 వార్డుల్లో పర్యటించిన ప్రత్తిపాటి రూ.55లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు.

**తాననుకున్న విధంగా పనిచేయకపోతే చంద్రబాబు ఊరుకోరు...**

ప్రభుత్వ పథకాల అమలు.. అధికారులు, ఎమ్మెల్యేలమైన మా పనితీరుపై నేరుగా ముఖ్యమంత్రి ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటున్నారని, అలా గతంలో జగన్ చేశాడా అని ప్రత్తిపాటి ప్రజలను ప్రశ్నించారు. జగన్ ఏమీ చేయలేదు కాబట్టే..అడగలేదని, అలా అడిగే ధైర్యం ఒక్క చంద్రబాబుకు మాత్రమే ఉందని, ఎవరూ పనిచేయకపోయినా, ఆయన అనుకున్న విధంగా ప్రజల్ని సంతృప్తి పరచకపోయినా ముఖ్యమంత్రి ఊరుకోరని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జగన్ ఇంట్లో కూర్చొని దొంగబటన్లు నొక్కి ప్రజల్ని మోసగించాడని, చంద్రబాబు నేరుగా ప్రజలవద్దకు వెళ్లి ఏంకావాలో చెప్పండని అడుగుతున్నారని, పనిచేసే నాయకుడికి .. చేయని నాయకుడికి మధ్య ఉన్న తేడాను ప్రజలు గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు.

**ప్రభుత్వ పథకాల్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...**

ప్రభుత్వం కట్టించిన ఇళ్లలో నివాసముండకుండా.. వాటిని నిరుపయోగంగా ఉంచడం మంచిదికాదన్న ప్రత్తిపాటి, ఇళ్లు పొందిన వారు వీలైనంత త్వరగా గృహప్రవేశాలు చేయాలన్నారు. అర్హులైన వారికి పథకాలు అందించడంతో పాటు.. ఆ పథకాల్ని వారు సద్వినియోగం చేసుకునేలా చూడాల్సిన బాద్యత సచివాలయ సిబ్బంది..అధికారులేదనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. తాగునీటి సమస్య పరిష్కరించామని, ఇంకా ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలుంటే త్వరగా పరిష్కరించాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. ఐటీ రిటర్న్ వల్ల తన మనవరాలికి తల్లికి వందనం సాయం అందలేదన్న మహిళ విజ్ఞప్తిపై స్పందించిన ప్రత్తిపాటి... సమస్య పరిష్కరించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు.సమస్య పరిష్కరించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ప్రజలు కోరిన విధంగా వార్డుల్లోని రోడ్లు.. డ్రైనేజ్ లనిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని ప్రత్తిపాటి చెప్పారు. నియోజకవర్గంలో 9800 పేద కుటుంబాల్ని పీ-4కింద ఎంపిక చేశారని, ఆ కుటుంబాలను అన్నివిధాల పైకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్ గోల్డ్ శ్రీను, బీజేపీ నాయకులు జయ రామీ రెడ్డి, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, కందుల రమణ, మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, అరెకట్ల కోటేశ్వరరావు, కొత్త కోటేశ్వరరావు, కనమర్లపూడి రమేష్, షేక్ జమాల్ భాష, గట్టినేని రమేష్, ముల్లా కరిముల్లా, కౌన్సిలర్లు కూనల ప్రమీల, కొత్త కుమారి, కనమర్లపూడి లక్ష్మీ, జంగా సుజాత, బేరింగ్ మౌలాలి వార్డు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా ఉన్న వ్యవస్థలను చంద్రబాబు సెట్ చేస్తున్నారు : నుడా చైర్మన్ కోటంరెడ్డి

### స్మార్ట్ సిటీ దిశగా మంత్రి నారాయణ ఆధ్వర్యంలో నెల్లూరు అభివృద్ధి



అస్తవ్యస్తంగా ఉన్న వ్యవస్థలను సీఎం చంద్రబాబు నాయుడు సెట్ చేస్తున్నారని.. ఆర్థిక వ్యవస్థని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా 48వ డివిజన్లోని కోటమిట్ట ప్రాంతంలో అయన పర్యటించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి కోటంరెడ్డికి ఆత్మీయ స్వాగతం లభించింది. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తున్నారని తెలిపారు. అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశారని, పింఛన్ల పెంపు ఉచిత ఇసుక విధానం ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేత తో పాటు ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని కూడా అమలు చేయబోతున్నట్లు స్పష్టం చేశారు. తల్లికి వందనం పడని వారు ఆందోళన చందాల్సిన అవసరం లేదన్నారు. సచివాలయాల్లో నమోదు చేయించాలని అధికారులకు ఆయన సూచించారు. ఒక తరగతి గదికి ఒకే టీచర్ అన్న విధానం ఎడ్యుకేషన్ మరో స్థాయికి తీసుకెళ్తుందని కోటంరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. త్వరలో ప్రభుత్వ స్కూల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్నం సన్నబియ్యంతో పౌష్టికాహారం అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇల్లు లేని పేదవారికి ఇల్లు ఇచ్చే కార్యక్రమానికి చంద్రబాబు శ్రీకారం చుడుతున్నారని కోటంరెడ్డి వివరించారు. నిరుద్యోగ యువతకి 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వడమే లక్ష్యంగా చంద్రబాబు, లోకేష్ పని చేస్తున్నట్లు తెలిపారు. మరో పక్క నెల్లూరు ను స్మార్ట్ సిటీగా తీర్చి దిద్దెందుకు మంత్రి పొంగూరు నారాయణ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో సిటీ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఆయన అమలు చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నేతలు వేలూరు పెంచలయ్య, ఇంతియాజ్, వేలూరు కీర్తి, నౌషాద్, వేలూరు రాజేష్,నవీన్,నూరా?న్ శ్యాం పాల్గొన్నారు

## వైభవంగా వీర బ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం



**తిరుపతి :**

గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం మహతీ ఆడిటోరియంలోఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణోత్సవం సాంప్రదాయబద్ధంగా జరిగింది. ఉదయం హెూమంతో ప్రారంభమైన వేడుకలు కళ్యాణోత్సవంతో ముగిసింది. గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణోత్సవం స్వామి వారసులలో ఏడవ తరానికి చెందిన వీరంభట్ల స్వామి ఆయన సతీమణి చేతుల మీదుగా జరిగింది. ఈ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. పూజారులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణోత్సవం తిరుపతిలో నిర్వహించడం ప్రజల అదృష్టమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. స్వామి కాలజ్ఞానం ప్రజల్లో ఎంతో చైతన్యం తీసుకొచ్చిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అండ్ బ్యూటికేషన్ కార్పోరేషన్ ఛైర్ పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు నాగరత్నం రెడ్డి, ఉమాపతి ఆచ్చారి, గిరిబాబు ఆచ్చారి, శివకుమార్ తదితరలు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు చేయూతను అందించేది, ఆర్థికంగా ఆదుకునేది తెలుగుదేశం ప్రభుత్వమే - బొండా ఉమ



విజయవాడ, (ఎల్లో సింగం)

సింగ్ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం దగ్గర ఆదివారం పేదలకు తోపుడు బండ్లపై వ్యాపారం చేస్తున్నటువంటి వారికి, ఆకర్స్ కు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, బొండా ఉమామహేశ్వరరావు సొంత నిధులతో 54 తోపుడు బండ్ల ను సింగ్ నగర్, కండ్రిక,పాయకాపురం, వాంబే కాలనీ, బుడమేరు మధ్యకట్ట, తదితర ప్రాంతాలలో రోడ్లు పక్కన చిరు వ్యాపారం చేసుకుంటున్న పేదలందరికీ ఉచితంగా తోపుడు బండ్లను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ నియోజకవర్గంలో పేదలందరికీ వారు ఆర్థికంగా నిలబడేందుకు పూర్తి సహకారం అందిస్తామని, అనేక సంవత్సరాల నుండి నిరుపేదలుగా ఉంటూ వివిధ వీధులలో తోపుడు బండ్లు పెట్టుకుని వ్యాపారాలు చేస్తూ జీవనో సాగిస్తున్నటువంటి వారి అందరికీ ఈరోజు తన సొంత నిధులతో %ూ%4 పథకం ద్వారా తోపుడుబండ్లను అందించడం జరిగిందని%ొ% గత ప్రభుత్వ హయాంలో వివిధ ఆంక్షలు పెట్టి రోడ్లు పక్కన చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నటువంటి వారందరూ, గత ప్రభుత్వ వైఎస్సార్సీపీ జగన్ రెడ్డి పాలనలో ఆ ప్రభుత్వ దహన కాండకు ప్రతి ఒక్కరూ ఆర్థికంగా చిన్న భిన్నం అయ్యారని ధ్వజమెత్తారు. ఏడాది క్రితం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన %చీణూ% ప్రభుత్వం చిరు వ్యాపారస్తులకు బ్యాంకు రుణాలు ఇచ్చి అనేక పథకాల ద్వారా వారికి ఆర్థిక చేయూతను అందిస్తున్నామని మొదటగా పదివేల రూపాయలు, ఆ 10000 రుణం తీరిస్తే మరొక 20,000, అరుణం తీరిస్తే 50,000 ఇలాగా అనేక రకాలుగా గ్యారెంటీ లేకుండా వారి వ్యాపారాన్ని చిరునామాగా చూపిస్తూ వారికి రుణాలు ఇవ్వడమే కాకుండా రజకులకు ఇస్త్రీ చేసుకునేందుకు బండ్లు,ఇస్త్రీ పెట్టెలు, వివిధ వీధులలో తిరుగుతూ కూరగాయలు అమ్ముకునే వారికి తోపుడుబండ్లు, పలు సెంటర్లలో వివిధ రకాల ఫ్రూట్స్ అమ్ముకునేటువంటి వారికి ఇవ్వటమే కాకుండా వివిధ రూపాలలో ఉన్న ఆకర్స్ కి అందరికీ కూడా సచివాలయాల ద్వారా దరఖాస్తు చేపించుకొని వారికి గుర్తింపు ఇచ్చే విధంగా ఐడెంటి కార్డులు అందజేస్తూ, వారికి నగరపాలక సంస్థ నుండి పోలీసుల నుండి ఇబ్బంది లేకుండా పూర్తిస్థాయిలో సహకరిస్తున్నామని, ఈ సెంట్రల్ నియోజకవర్గంలో వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులు అందరికీ తాను అండగా ఉండటమే కాకుండా వారి వ్యాపారాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి, వారు ఆర్థికంగా నిలబడడానికి తన చేయూతను అందించడమే కాకుండా వారి భవిష్యత్తుకు దారి చూపుతానని తెలిపారు. ఈ సందర్భంగా కండ్రిక,పాయకాపురం,రాజీవ్ నగర్, ,వాంబే కాలనీ,సింగినగర్, బుడమేరు మద్దికట్ట, దేవీ నగర్, రామకృష్ణాపురం తదితర ప్రాంతాలలో ఉన్న వరదల టైంలో దరఖాస్తులు చేసుకున్నటువంటి చిరు వ్యాపారులు అందరికీ ఈరోజు ఈరోజు తోపుడు బళ్ళు ఇచ్చామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో:- టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, మాజీ %ూవీజ% డైరెక్టర్ గంటా కృష్ణమోహన్, 64వ డివిజన్ అధ్యక్షులు కాకొల్లు రవికుమార్, 63వ డివిజన్ అధ్యక్షులు లబ్బా వైకుంఠం, ఇంచార్జ్ మోత్కూరి కాసిం, 62వ డివిజన్ ఇంచార్జ్ పైడి శ్రీను, క్లస్టర్ ఇంచార్జ్ బత్తుల కొండ, సెంట్రల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ, కంచి ధన శేఖర్, అమర్నాథ్ గౌడ్, బెజవాడ తిరుపతి, 58వ డివిజన్ ఇంచార్జ్ పిరియ సోమేశ్వరరావు, అధ్యక్షులు కూర్మాపు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి మల్లంపాటి రవికుమార్, 27వ డివిజన్ అధ్యక్షులు దాసరి జయరాజు, ప్రధాన కార్యదర్శి మల్లంపల్లి సురేష్,%ూ\% ఫర్వీన్, సుల్తానా, %ూ\% గౌసియా, %ాణ% గౌసియా, తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ లంక గ్రామాల్లో వరద ఉద్ధృతి



విజవాడ డెస్క్ (ఎల్లో సింగం)

ఎగువన గోదావరి నెమ్మదిగా తగ్గుముఖంపట్టినప్పటికీధవళేశ్వరం బ్యారేజీకి దిగువన ఉన్న కోనసీమలో వరదక్రమేపీ పెరుగుతోంది. ఆదివారంఉదయం ధవళేశ్వరం బ్యారేజీ నుంచి6.50లక్షల క్యూసెక్కుల వరద నీటినిసముద్రంలోకి విడుదల చేస్తున్నారు. దీంతో కోనసీమలోని వశిష్ఠ, వైనతేయ,గౌతమి, వృద్ధగౌతమి, తొగర పాయల్లోవరద ఉద్ధృతి పెరిగింది. వివిధ లంకగ్రామాల ప్రజలు మరపడవలపై రాకపోకలు సాగిస్తున్నారు. కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం చాకలిపాలేనికిదగ్గరలోఉన్నపశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లునియోజకవర్గం కనకాయలంక పాయలోకి వరద నీరుపోటెత్తింది. ఇక్కడి లోతట్టు కాజ్వే ముంపునకుచేరువలో ఉంది.

## 14న మోడల్ కెరీర్ సెంటర్ రాజమహేంద్రవరం వద్ద జాబ్ మేళా

రాజమహేంద్రవరం, (ఎల్లో సింగం)

జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా లోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాజమండ్రి అర్బన్ నియోజకవర్గం లోని మోడల్ కెరీర్ సెంటర్ ప్రాంగణంలో ఈ నెల 14వ తేదీన " జాబ్ మేళ" నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ పాటిల్ గ్రూవ్, హెచ్డీఫ్సీ లైఫ్, కిమ్స్, నవతా కంపనీ నందు గల పలు ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందాని ఆయన తెలిపారు. వీటిలో గల వివిధ ఉద్యోగాలలో పనిచేయడానికి ఐటీఐ, బిఎస్సి నర్సింగ్ జి ఎన్ ఎమ్ నర్సింగ్, 10వ తరగతి పూర్తి చేసిన 19 నుంచి 35 సంవత్సరాలలోపు వయస్సు గల వారు అర్హులని ఆయన వివరించారు

## అభయ ఫౌండేషన్ హైదరాబాద్ వారిచే అభయ భవిత ఆడపిల్ల రక్షణ కోసం అవగాహన

కుప్పం: జూలై 13/(ఎల్లో సింగం

కుప్పం కేజీబీవీ స్కూల్ అండ్ కాలేజ్ కుప్పం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ టీవీ రమణ కుప్పం ప్రజాసేవ ఫౌండేషన్ చైర్మన్%�ండ%ఫౌండర్ మరియు ఎన్ హెచ్ ఆర్ సి కుప్పం నియోజకవర్గ చైర్మన్ ఎం. శివాజీ,ప్రజాసేవ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ, ఎన్ హెచ్ ఆర్ సి చిత్తూరు డిస్ట్రిక్ట్ టీమ్ కే శరవణ స్కూలు సిబ్బంది 274 బాలికలు 30 మంది తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అభయ ఫౌండేషన్ ఫౌండర్ బాలచంద్రస్వామి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నాలుగు రాష్ట్రాల్లో జరుగుతుందని కోడి రమణ తెలియజేశారు ఆనందం పిల్లలకు పాకెట్ క్యాలెండర్లు పంచుతూ దశ సూత్రాల పైన పూర్తిగా వివరిస్తూ మెలుకువలు నేర్పించడం జరిగింది. కాలేజ్ సిబ్బంది కార్యక్రమంలో ఆడపిల్లల యొక్క రక్షణ కోసం ఒంటరిగా ఉన్నప్పుడు సమాజంలో జరుగుతున్న అడ పిల్లల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలను ఎలాగో మనం అన్నిటిని ఆపలేము కానీ మన వంతు సహాయంగా ఆడపిల్లలకు తగు సూచనలు ఇచ్చి వారికి తగిన విధంగా అన్ని జాగ్రత్తలు పాటించేలా వారికి సూచించినట్లయితే కొంతవరకైనా వారి రక్షణ కల్పించేలా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాం రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ ఏ ఆడపిల్లకి ఎలాంటి హాని జరగకుండా చర్యలు తీసుకోవడమే మా సంస్థ లక్ష్యం తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఈ అంశాలపై పూర్తిగా వివరించడం





జరిగింది. చాలా ఉత్సాహంతో పాల్గొని వినదం జరిగింది

## ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ, (ఎల్లో సింగం)

ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడా విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చుని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



# లక్కవరపుకోటలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

# ప్రజలతో ఆత్మీయంగా ఎమ్మెల్యే లలిత కుమారి







**లక్కవరపుకోట జులై 13:(ఎల్లో సింగం)**

విజయనగరం జిల్లా లక్కవరపుకోట నియోజకవర్గంలోని ఎల్.కోట మండలం కిత్తన్నపేట గ్రామంలో ఆదివారం "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి గ్రామస్తులతో ఆత్మీయంగా మమేకమై ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. మేళతాళాలతో, పూలమాలలతో కూడిన ఆత్మీయ ఆహ్వానం మధ్య ఆమె పర్యటన సాగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో అన్ని కులమతాలకతీతంగా పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం నడుస్తోందన్నారు. గత ప్రభుత్వాలకంటే ఇప్పటి పాలనలో పేదలకు మరింత మద్దతుగా, మెరుగైన వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, విద్య, నీటి వనరులు, వ్యవసాయానికి అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందన్నారు. ఇటీవలి వ్యవసాయ సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఆమె పర్యటన కొనసాగినంత సేపు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు వెంట నడుస్తూ సంఘీభావం తెలిపారు.పెద్ద సంఖ్యలో గ్రామస్థులు వెంట నడుస్తూ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, మాజీ జెడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ, పార్టీ నాయకులు, సర్పంచ్ దుక్క వెంకటరావుతో పాటు టీడీపీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలు కాదు ఆది పరశక్తి అని నిరూపిస్తున్నారు రామచంద్రపురం మహిళలు

- రామచంద్రపురం లో ఏ ఉపాధి కార్యక్రమం లో నైనా వారే ముందు ఉంటున్నారు
- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి.... మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం జులై 13(ఎల్లో సింగం)**

ప్రభుత్వ జూనియర్ కళాశాల సెమినార్ హాల్లో ఆదివారం యూనియన్ బ్యాంక్ ( గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ, అల్కట్ గార్డెన్స్ రాజమహేంద్రవరం) మరియు %=ాజు×% సహకారంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగ్ తయారీలో ఉచిత శిక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు శ్రీ వాసంశెట్టి సుభాష్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలోని నిరుద్యోగ మహిళలందరికీ ఉపాధి కల్పించే ప్రయత్నంలో భాగంగా ఇటువంటి శిక్షణకార్యక్రమాలునిర్వహిస్తున్నామన్నారు. మేము ఏ కార్యక్రమం నిర్వహిచిన రామచంద్రపురం మహిళా మణులు ముందు ఉంటున్నారు అని వారు మహిళలు కాదు ఆది పరశక్తులు అని కొనియాడారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన %ూ%4 బంగారు కుటుంబంలో భాగంగా ఇంటికొక పారిశ్రామికవేత్తను సృష్టించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. మహిళా సాధికారతను సాధించే క్రమంలో మహిళల కోసం మరెన్నో కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. చంద్రబాబు నాయకత్వం లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమం లు మహిళలు కోసం ప్రవేశపెడతాం అని అన్నారు.అనంతరం శిక్షణకు హాజరైన మహిళా అభ్యర్థులకు, టూల్ కిట్స్ మరియు ఆప్రాన్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యం ఫౌండేషన్ అధినేత శ్రీ వాసంశెట్టి సత్యం గారు, రాజమహేంద్రవరం యూనియన్ బ్యాంక్ %=ాజు×% డైరెక్టర్ తాడి శ్రీనివాసరావు గారు, రామచంద్రపురం జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ గారు మరియు సీనియర్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాభావంతో కృషి చేస్తున్న సన్ సంస్థ అభినందనీయం

**కె.ఎస్. లక్ష్మణరావు, శాసనమండలి మాజీ శాసన సభ్యులు**



**గుంటూరు, జులై 13(ఎల్లో సింగం)**

ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు సేవాభావంతో పేద విద్యార్థులను, అనాధ బిడ్డలను, అంగ వైకల్యంతో విద్యను అభ్యసిస్తున్న ప్రతిభ గల విద్యార్థులకు తోడ్పాటు అందించడానికి స్టూడెంట్స్ యూనియన్ ఫర్ ఇండియా (సన్) చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈనెల 13వ తేదీ ఆదివారం గుంటూరులోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం హాలులో సన్ సంస్థ 12వ వార్షికోత్సవం సన్ సంస్థ వ్యవస్థాపకుడు యశ్వంత్ నేతృత్వంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కె.ఎస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ 2013లో ప్రారంభమైన సన్ సంస్థ గత 12 సంవత్సరాలుగా గుంటూరు జిల్లాలో ప్రతిభ గల వందలాది పేద విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇస్తూ చేయూత అందిస్తుందన్నారు.

# విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి

**సత్తెనపల్లి జులై 13(ఎల్లో సింగం)**

నకరికల్లు మండలం చల్లగుండ్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు. స్వర్గీయ డాక్టర్ శ్రీ నందమూరి తారకరామారావు గారి విగ్రహ ఆవిష్కరణ చేసిన..సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారుమరియు జిల్లా అధ్యక్షులు శ్రీ కొమ్మాలపాటి శ్రీధర్ గారు పేదలకు పట్టెడన్నం పెట్టగలిగిన నాడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం అని ఎన్టీఆర్ గారు ఆ రోజుల్లోనే చెప్పారు, ఎన్టీఆర్ గారి విగ్రహా ఆవిష్కరణలో పాల్గొనడం చాలా సంతోషకరమైన విషయం ఆయన ఆశయాలను ఆచరణలను మనం ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఎంతో ఉంది, అటు సినీ రంగంలోనూ ఇటు రాజకీయంలోనూ ఎన్నో నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టిన గొప్ప మహనీయుడు ఎన్టీఆర్ గారు అని శాసన సభ్యులుశ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు కొనియాడారు , భవిష్యత్తులో కూడా ఎన్టీఆర్ గారి పేరు చిరస్మరణీయంగా మిగిలిపోయేలా సేవా



కార్యక్రమాలు చేపడతామన్నారుఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో ఉన్న



రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in